ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్‌జీ తో పాటు అగ్రనేతలు లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

2. రాష్ట్రంలో ఇంటర్మీడియేట్, 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

3. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.

4. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు ఖరీదైనవిగా మారుతున్న తరుణంలో ఈఎస్ఐ సేవలు ఎంతో కీలకమని కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి చెప్పారు.

**MAVOISTS:**

మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ తో పాటు బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి లు ఈరోజు డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరితో పాటు మరో 15 మంది మావోయిస్టులు లొంగిపోవడంతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యమైందని డీజీపీ శివధర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో

తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో ప్రభావితమై వీరు అజ్ఞాతాన్ని వీడారని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెందిన వారు 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని, వారు కూడా వెంటనే బయటకు రావాలని డీజీపీ పిలుపునిచ్చారు.

బైట్ ... డీజీపీ శివధర్‌రెడ్డి

లొంగిపోయిన నేతలకు ప్రభుత్వం తరపున రావాల్సిన 90 లక్షల రూపాయల రివార్డు మొత్తాన్ని డీడీల రూపంలో తక్షణమే అందజేసి, వారికి పూర్తి భద్రత, పునరావాసానికి హామీ ఇచ్చారు. మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి వస్తానని, చట్టబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, కేవలం వ్యక్తిగత జీవితం కోసం బయటకు రాలేదని వెల్లడించారు.

బైట్ ... దేవ్ జీ

MSM

**SSC:**

రేపటి నుంచి జరగబోయే ఇంటర్మీడియేట్ పరీక్షలు, మార్చి 14వ తేది నుంచి జరగే 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఉన్నతస్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్షలకు హాజరయ్యేందుకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులకు 5 నిమిషాల వరకు అనుమతించాలని ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, సి.సి. టీవీ, బెంచ్ లు వంటి వసతులు ఉండాలని, ఏ విద్యార్థి కింద కూర్చొని పరీక్ష రాసే పరిస్థితి లేకుండా చూడాలని, కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్లను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అదనంగా వైద్య సిబ్బంది, సిసి కెమెరాలతో నిఘా అన్ని కేంద్రాల్లో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 14.7 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని విద్యా శాఖ కార్యదర్శి యోగిత రాణా తెలిపారు.

**PN**

**NIRMAL:**

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా పరీక్షలకు అవసరమైన రవాణ, భద్రతా ఏర్పాట్లను తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**PTC, NRML**

**MUSI:**

మూసి పునరుజ్జీవ పథకంలో భాగంగా భూసేకరణ పనులు రాజేంద్రనగర్ డివిజన్లో ముమ్మరంగా సాగుతున్నాయని ఆర్డిఓ వెంకటరెడ్డి ఈరోజు తెలిపారు. కిస్మత్ పూర్, దర్గా ప్రాంతాలలో భూసేకరణకు సంబంధించి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటికే జారీ చేశామని తెలిపారు. త్వరలోనే బండ్లగూడ జాగీర్, ఉప్పరపల్లి ప్రాంతాల్లోని కట్టడాలను ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలకు కట్టుబడి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ధృవీకరించారు. మధుపార్క్ రిడ్జ్ అపార్ట్ మెంట్ భూ సేకరణకు సంబంధించిన వివాదంపై ఆయన స్పందిస్తూ... ఈ మొత్తం నిర్మాణం మూసీ నది బఫర్ జోన్ లోనే జరిగిందని వివరణ ఇచ్చారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు పొందినప్పటికీ, ఈ పథక అవసరాలకు సంబంధించి ఈ నిర్మాణం కిందకి వచ్చే భూసేకరణ తప్పనిసరని ఆయన వివరించారు. అదే సమయంలో భవన నిర్వాసితులకు తగినంత నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే భూ సేకరణ పనులు జరుగుతాయని ఆయన ధృవీకరించారు.

**DESK**

**SRIDHAR BABU:**

తెలంగాణను అంతర్జాతీయంగా పెట్టుబడులకు అత్యంత ప్రాధాన్యమైన గమ్య స్థానంగా రూపొందించే వ్యూహంలో భాగంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. ఈరోజు జూబ్లీహిల్స్ లోని జెఆర్సి కన్వెన్షన్ సెంటర్లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన గ్రోత్ ఎక్స్ 2026 సదస్సును ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడిదారుల నమ్మకాన్ని బలోపేతం చేయడం వారికి అవసరమైన హామీలు, అందించే విషయంలో భాగస్వాములతో విస్తృత సంప్రదింపుల తర్వాత ప్రతిపాదిత విధానాన్ని రూపొందిస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి అనేది ప్రణాళిక బద్ధంగా ఉండాలని, యాధృచ్చికం కాకూడదని మంత్రి పేర్కొన్నారు.

**DESK**

**ESI:**

సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో జరిగిన ఈఎస్ఐసీ (ESIC) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. కార్మికుల హక్కులను కాపాడటానికి, వారికి సామాజిక భద్రత కల్పించడానికి బి.ఆర్. అంబేద్కర్ దార్శనికతను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. పేదలకు ఆరోగ్యం, విద్య అత్యంత ప్రాథమిక అవసరాలని, ముఖ్యంగా ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు ఖరీదైనవిగా మారుతున్న తరుణంలో ఈఎస్ఐ సేవలు ఎంతో కీలకమని డాక్టర్ వివేక్ చెప్పారు.

DESK

**UTTAM:**

సూర్యాపేట జిల్లాలోని, చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామం వద్ద జరుగుతున్న రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. 394 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనితీరును, నాణ్యతా ప్రమాణాలను మంత్రి వ్యక్తిగతంగా సమీకిస్తూ... త్వరిత గతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికైన మొదటి విడతలో

దొండపాడుకు అప్పట్లో ఉన్న సమస్యలను అధిగమించి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా విజయవంతంగా నీరు అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. దీర్ఘకాలం పాటు సంపదలను అందించే ఇలాంటి అభివృద్ధి పనులకు ప్రజల సహాయ, సహకారాలు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

**DESK**

**RAJANNA SIRCILLA:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈనెల, మార్చిలో నిర్వహించే సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈనెల 26న కంటిచూపు పరీక్షలు, మార్చి 5న వినికిడి, జనరల్ పరీక్షలు, 10న మానసిక వైకల్యం బాధితులకు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

**PTC, RS**

**EXAMINATION:**

రేపటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్. వెంకటేశ్వరరావు తెలిపారు.

బైట్ ... వెంకటేశ్వరరావు, ఇంటర్మీడియట్ విద్యాధికారి

**PTC, BKGM**

**KARIMNAGAR:**

రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్, తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో నిర్మించనున్న 18 వేల 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.

**PTC, KMN**

**CM CUP:**

సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు.

**PTC, BKGM**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 24th FEB, 2026**

**MSV:HR (Released at 16:17) PAGE NO: 01**

**MUSI:** The land acquisition process for the Musi River rejuvenation project has gained momentum, particularly in the Rajendranagar division. RDO Venkat Reddy today said that formal notifications have already been issued for the Kismetpur and Darga areas. He confirmed that the government would soon take possession of structures in Bandlaguda Jagir and Upparpalli as well, adhering strictly to established regulations. Addressing the ongoing controversy surrounding the Madhupark Ridge Apartment, the RDO clarified that the building is situated entirely within the Musi buffer zone. Although the apartment was originally constructed with all necessary approvals, he explained that its acquisition is now unavoidable due to current project requirements. However, he provided an assurance that the property would only be taken over after the affected residents receive appropriate compensation in accordance with the law. DESK 12

**SRIDHAR BABU:** Telangana will soon roll out Ease of Doing Business 2.0 as part of its strategy to position the State as a preferred global investment destination, IT and Industries Minister D. Sridhar Babu said on Tuesday. The Minister was speaking after inaugurating the Growth X 2026 conference organised by the Federation of Telangana Chambers of Commerce and Industry (FTCCI) at JRC Convention Centre, Jubilee Hills. Sridhar Babu said the proposed policy would be developed through stakeholder consultations with the objective of accelerating industrial growth, strengthening investor confidence, and providing greater assurance to investors. Emphasising that growth must be planned and not accidental; he said the government had prepared Telangana Vision 2047 to guide long-term economic expansion. The State, currently a $200-billion economy, aims to grow to $1 trillion by 2034 and $3 trillion by 2047, he reiterated. DESK 12

**EC:** Chief Election Commissioner Gyanesh Kumar emphasized that maintaining pure electoral rolls is the essential bedrock of any democracy during a National Round Table Conference at Bharat Mandapam. He highlighted the Special Intensive Revision (SIR) exercise designed to include all eligible voters while removing ineligible ones, noting that Bihar successfully completed this process without any appeals. Currently, SIR is active in twelve states, with eleven having already published their rolls, and the Commissioner stressed the urgent need for stronger synergies between the ECI and State Election Commissions. NSD 14



**RAJANNA SIRCILLA:** Dr. Praveen Kumar, the Superintendent of Rajanna Sircilla District Government General Hospital, has urged individuals with disabilities to utilize the Sadarem camps scheduled for February and March. According to the official timeline, eye examinations will take place on February 26, while hearing and general check-ups are set for March 5. Additionally, assessments for mental disabilities are scheduled for March 10, followed by orthopedic evaluations on March 12, 13, and 16. Prospective attendees are required to arrive by 9:00 AM with their medical certificates, Documents and active mobile numbers. Dr. Kumar has instructed all Mandal Parishad Development Officers and Municipal Commissioners to ensure that eligible applicants in their respective jurisdictions are duly informed about these sessions. PTC/RS

**UTTAM:** Irrigation Minister Uttam Kumar Reddy inspected the ongoing construction of the Rajiv Gandhi Lift Irrigation Project at Dondapadu village in Chintalapalem Mandal in Suryapet district. Executed at an estimated cost of 394 crore rupees, the Minister personally reviewed the progress and quality standards, directing officials to expedite the work. Reflecting on his early tenure as an MLA, he recalled the severe accessibility issues the region once faced and noted how previous lift irrigation schemes successfully brought water to Dondapadu. The Minister emphasized the government's commitment to farmers, stating that this project aims to provide consistent irrigation to approximately 14,000 acres of land. He set a firm deadline for completion by the end of September and urged the public to cooperate with development initiatives to ensure long-term prosperity. DESK 12

**KARIMNAGAR:** Manakondur MLA Dr. Kavvampalli Satyanarayana emphasized the state government's commitment to enhancing agricultural storage by initiating the construction of modern warehouses for farmers. During a foundation stone-laying ceremony in Ramakrishna Colony, Thimmapur Mandal, he launched the construction of a new godown with a capacity of 18,300 metric tonnes. The MLA noted that Karimnagar is one of the highest paddy-producing districts in Telangana, making it essential to have storage facilities that match the high yields. He explained that building high-capacity, modern godowns within agricultural markets will significantly benefit farmers by allowing them to store their produce safely. PTC/KMN



**NIRMAL:** Nirmal District Collector Abhilasha Abhinav has instructed officials to ensure that the upcoming Intermediate and Tenth-grade examinations are conducted seamlessly without any lapses. Today, The Collector participated in a high-level review meeting chaired by State Chief Secretary Ramakrishna Rao via video conference from Hyderabad. Following the state-level directions, the Collector emphasized the need for strict coordination among departments to maintain the integrity of the examination centers. She directed the relevant authorities to finalize logistics and security measures promptly to provide a stress-free environment for the students.PTC/NRML 9

**EXAMINATION:** Bhadradri Kothagudem District Intermediate Education Officer H. Venkateswara Rao announced that all arrangements are finalized for the peaceful conduct of the Intermediate examinations starting tomorrow. According to the official data, a total of 9,278 first-year students and 9,438 second-year students from the district are expected to appear for these assessments. To facilitate this process, the administration has established 37 examination centers across the district, ensuring all necessary infrastructure and amenities are in place. Rao confirmed that the department has taken comprehensive measures to maintain the integrity of the exams and provide a smooth experience for the candidates. PTC/BKGM 10

**CM CUP:** Bhadradri Kothagudem District Collector Jitesh V. Patil lauded the exceptional performance of local athletes at the state-level CM Cup sports

competitions, describing their success as a moment of great pride for the district. Out of the participants representing the district, the athletes showcased remarkable talent across various sporting disciplines to secure a total of 54 medals. During a ceremony held to felicitate the winners, the Collector expressed his appreciation for the young sportspersons, particularly highlighting how talent from rural areas is rising to compete and succeed on such a large stage. PTC/BKGM 8



**<u>SSC:</u>** Chief Secretary K. Ramakrishna Rao conducted a high-level video conference with District Collectors and SPs to ensure the smooth conduct of Intermediate exams starting February 25 and SSC exams from March 14. In a student-friendly move, the government has introduced a five-minute grace period for late arrivals. The CS mandated that all centers must be equipped with basic amenities like drinking water, electricity, and benches, emphasizing that no student should sit on the floor. Additionally, medical staff and CCTV surveillance will be present at every venue. Education Secretary Yogita Rana noted that over 14.7 lakh students are appearing for these exams across the state. To prevent malpractice, question papers now feature unique QR codes and serial numbers. For the first time, hall tickets were distributed via WhatsApp and websites, and cloakrooms have been introduced at centers. Strict action was warned against staff for any negligence or irregularities during the process. PN 13

**<u>SEVA THEERTH:</u>** The Union Cabinet today reiterated its commitment to make Seva Teerth a global example of sensitive, accountable, and citizen-centric governance. Union Minister Ashwini Vaishnaw, reaffirmed its commitment to citizen-centric governance through the "Seva Sankalp Resolution." Emphasizing the principle of Nagrik Devo Bhava, the government resolved to propel India into the world's top three economies while striving for a self-reliant nation by 2047. A major constitutional highlight was the approval to rename Kerala to "Keralam," following a 2024 state resolution. This process will now move forward with the Kerala (Alteration of Name) Bill, 2026, being referred to the State Legislative Assembly for final views before parliamentary introduction. Infrastructure received a massive boost with the approval of three railway multitracking projects

worth ₹9,072 crore, expanding the network by 307 kilometers across four states by 2031. Additionally, ₹1,677 crore was allocated for a new civil enclave at Srinagar International Airport, and over ₹1,067 crore for the Gujarat Metro expansion. To support green energy, POWERGRID's investment limits were raised, while jute farmers were secured with a revised MSP of ₹5,925 per quintal. NSD 16



**MAOISTS:** In a significant blow to the Maoist movement, four top leaders, including Central Committee members Devji and Malla Rajireddy, alongside Bade Chokkarao and Nune Narasimha Reddy, surrendered before Telangana DGP Shivadhar Reddy. They were joined by 15 other members, marking the near-total dissolution of the party's state committee. The DGP attributed this surrender to the call for peace by Chief Minister Revanth Reddy and disclosed that only 11 active members from Telangana remain underground. The government immediately handed over ₹90 lakh in reward money via DDs and assured the surrendering leaders of full security and rehabilitation. While the leaders cited health issues for emerging from hiding, their ideologies remained firm. Malla Rajireddy asserted that Maoism would continue to spread globally and their struggle for public issues would now shift to the open. Similarly, Devji announced his intent to enter mainstream politics to fight for the people legally. PTC/HYD 13

**ESI:** Labour and Employment Minister Dr. G. Vivek Venkataswamy marked the ESIC Foundation Day at Sanathnagar ESI Hospital by highlighting the visionary role of B.R. Ambedkar in establishing the corporation to protect workers' rights and social security. He noted that this historic initiative continues to provide vital health assurance to millions of working-class families nationwide. Drawing from his family's deep-rooted history in labor welfare, the Minister observed that ESI hospitals have seen substantial improvements in infrastructure and medical facilities over the years. Dr. Vivek emphasized that healthcare and education are the most fundamental needs of the poor, especially as private corporate hospitals become increasingly expensive. He commended ESI institutions for delivering quality, affordable medical services while maintaining a positive reputation compared to other government facilities. He concluded by urging doctors to

provide patients with emotional support and courage alongside their clinical treatments to ensure holistic recovery. DESK 14



**HEADLINES**

1. In a big setback to the Maoist movement, Devji and other top leaders surrender before the Telangana DGP.

2. Chief Secretary K. Ramakrishna Rao conducts a high-level meeting with Collectors and SPs to ensure the smooth conduct of Inter and SSC exams.

3. The Union Government reaffirmed its commitment to citizen-centric governance through the "Seva Sankalp Resolution."

4. Ease of Doing Business 2.0 is coming soon, says Sridhar Babu.

5. Dr. Vivek Venkataswamy emphasizes that healthcare and education are the most fundamental needs of the poor.

**ORDER**

MAOIST- SSC –NIRMAL – EXAMINATION- SEVA THEERTH –

**BREAK**

MUSI – SRIDHAR BABU – ESI - UTTAM - – RAJANNA SIRCILLA – KARIMNAGAR – CM CUP – EC – OTHER ITEMS IF ANY….